**TELANGANA UNIVERSITY**
**S.S.R. DEGREE COLLEGE, NIZAMABAD (C.C:5029)**
**IV SEMESTER INTERNAL ASSESSMENT I EXAMINATIONS**
**TELUGU QUESTION BANK**

---

**I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని గుర్తించండి.**

1. 'నారద గానమాత్సర్యం' రచయిత ఎవరు? (బి)
ఎ) ధర్మపురి శేషప్ప బి) పింగళి సూరన సి) కాళోజీ డి) రమారెడ్డి

2. 'నారద గానమాత్సర్యం' ను ఏ ప్రబంధం నుండి గ్రహించారు. (ఎ)
ఎ) కళాపూర్ణోదయం బి) రాఘవ పాండవీయం సి) గరుడ పురాణం డి) ప్రభావతీ ప్రద్యుమ్నం

3. నారదుని శిష్యులు ఎవరు? (సి)
ఎ) మణికంధరుడు బి) కలభాషిణి సి) ఇద్దరూ డి) ఎవరూ కాదు

4. తుంబురుడికి జరిగిన సన్మానాన్ని చూసి, నారదుడు ఇలా మండిపోయాడు? (డి)
ఎ) దగదగ బి) నిగనిగ సి) బుగబుగ డి) భగభగ

5. నారదుడు ఏ యుగంలో పాండిత్యాన్ని సంపాదించాడు? (బి)
ఎ) కలియుగం బి) ద్వాపరయుగం సి) మద్యయుగం డి) త్రేతాయుగం

6. పింగళి సూరన ఎవరి ఆస్థాన కవి? (సి)
ఎ) విశ్వంభర బి) హనుమసిద్ది సి) కృష్ణంరాజు డి) శ్రీకృష్ణదేవరాయలు

7. పింగళి సూరన రచనలు ఏవి? (డి)
ఎ) గురడపురాణం బి) రాఘవ పాండవీయం సి) కళాపూర్ణోదయం డి) పైవన్నీ

8. నారదగానమాత్సర్యం అనే పాఠ్యాంశం 'కళాపూర్ణోదయం' లోని ఎన్నవ భాగం నుండి గ్రహించబడింది? (బి)
ఎ) ప్రథమాశ్వాసం బి) ద్వితీయాశ్వాసం సి) తృతీయాశ్వాసం డి) చతుర్థాశ్వాసం

9. 'వాగ్దాన భంగం' రచయిత ఎవరు? (ఎ)
ఎ) మరింగంటి వేంకట నరసింహాచార్యులు బి) భావనాచార్యులు
సి) పింగళి సూరన డి) రమారెడ్డి

10. బలరాముడు మరియు కృష్ణుడి చెల్లి పేరు ఏమిటి? (బి)
ఎ) శశిరేఖ బి) సుభద్ర సి) ద్రౌపది డి) రేవతి

11. వాగ్దానభంగం ఏ శ్వాసం నుండి గ్రహించబడింది? (డి)
ఎ) ప్రథమ బి) ద్వితీయ సి) తృతీయ డి) చతుర్థా

12. 'నా గొడవ' సమగ్ర రచనల సంపుటి రచయిత ఎవరు? (బి)
ఎ) పింగళి సూరన బి) కాళోజ సి) ధర్మపురి శేషప్ప డి) రామారెడ్డి

13. అనుకున్న కోరికలన్నీ తీరనిదే .................. యొక్క తలుపులు తెరుచుకోవు. (సి)
ఎ) స్వర్గం బి) ఇంటి సి) ఆనందం డి) నరకం

14. కాళోజి ఖలీల్ జిబ్రాన్ రచనను, 'జీవనగీత' గా అనువాదం చేశాడు. (బి)
ఎ) నాగొడవ బి) జీవనగీత సి) పైరెండూ డి) ఏదికాదు

15. 'ఈ వివంచికకు శ్రుతికలుపలేను' అన్నదెవరు? (సి)
ఎ) పింగళి సూరన బి) కాళోజీ సి) తిలక్ డి) రమారెడ్డి

16. బాలగంగాధర్ తిలక్ రచనలు ఏవి? (డి)
ఎ) ప్రభాతం-సంధ్య బి) అమృతం కురిసిన రాత్రి సి) గోరువంకలు డి) పైవన్నీ

17. 'అక్షర వాచస్పతి' అనే బిరుదు ఎవరిది? (ఎ)
ఎ) దాశరది బి) కాళోజ సి) సినారె డి) రామిరెడ్డి

18. తెలంగాణ ప్రాంతంలోని చీకటిని గురించి తన ప్రత్యక్ష అనుభవాలను దాశరది ఏ వ్యాసంలో వివరించారు? (ఎ)
ఎ) అర్థరాత్రి అరుణోదయం బి) జనపదం సి) చిల్లరదేవుళ్ళు డి) మోదుగుపూలు

19. కింది వానిలో హనుమచ్చాస్త్రి రచనలు ఏవి? (డి)
ఎ) మాసీమ కవులు బి) మనదేవతలు సి) రసవద్గాథలు డి) అన్ని

20. ఎన్ని సంపుటాలలో బ్రౌన్ లేఖలు సేకరించాడు. (ఎ)

ఎ) 20 బి) 10 సి) 2 డి) 15

**II. ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

1. నారదగానమాత్సర్యం అనే పాఠ్యాంశం కళాపూర్ణోదయం అనే ప్రబంధం నుండి గ్రహించబడింది.
2. లక్ష్మీదేవి ఉద్యానవన సమీపంలో కనబడగానే వేత్రహస్తులు సభలో ఉన్న వారందరూ చెల్లాచెదురయ్యేలా బెత్తాలతో కొట్టారు
3. నారదునితో మణికంధరుడు, "మీకు తుంబురుడితో స్పర్ధ ఎందుకు వచ్చింది ? అన్నాడు.
4. వేత్రహస్తులు ఓయి తుంబురుడా అని పిలిచి, అతడిని మాత్రమే సభలోకి తీసుకువెళ్ళారు.
5. నారదగానమాత్సర్యం అనే పాఠ్యంశం 'కళాపూర్ణోదయం'లోని ద్వితీయాశ్వాసం నుండి గ్రహించబడింది.
6. సుభద్రార్జునుల పుత్రుడు అభిమన్యుడు
7. 'తాలాంకుడు' అంటే బలరాముడు
8. పాండవులు జూదంలో ఓడిపోయి అడవుల దారి పట్టారు.
9. శశిరేఖను లక్ష్మణకుమారుడికి ఇచ్చి పెళ్ళి చేయకుండా ఆపమని సుభద్ర కృష్ణున్ని కోరింది.
10. కనులు చెమ్మగిల్లితేనే బ్రతుకు తీపి తెలుస్తుంది.
11. జీవితం మీద అసహ్యం కలగనిదే తృప్తిగా చావలేరు.
12. సిగ్గుపడుతూ జీవిస్తే హృదయం అనే మొగ్గ వికసించదు.
13. కృత్రిమవేశాన్ని అభినయింపలేను అని తిలక్ అన్నారు.
14. ఈ కలలు కాగితపు పేలికలై రాలినవి.
15. నేడు నేను కన్నీరుగా కరిగిన గీతికను.
16. దాశరది రంగాచార్య "జీవనయానం" గ్రంథము నుండి "అర్ధరాత్రి అరుణోదయం" గ్రహించబడింది.
17. 15 ఆగష్టు 1947 అర్ధరాత్రి సమయంలో బ్రిటిష్ జెండా "యూనియన్ జాక్" ఎర్రకోట నుండి దిగిపోయింది.
18. బ్రౌన్ కడపలో 1821 లో రెండు పాఠశాలలు స్థాపించాడు.
19. బ్రౌన్ 1839లో 1164 పద్యాలతో రెండవ ముద్రణ వేయించాడు.
20. సి.పి.బ్రౌను పరిపాలన అవసరాల కోసం తెలుగు భాషను నేర్చుకున్నాడు.

**II. క్రింది ఏకవాక్య ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. పింగళి సూరన ఏ శతాబ్దముకు చెందినవారు?

జ: 16వ శతాబ్దము

2. పింగళి సూరన రచనలు రాయండి?

జ: 1) గరుడపురాణం 2) రాఘవ పాండవీయం 3) ప్రభావతీ ప్రద్యుమ్నం 4) కళాపూర్ణోదయం

3. ఎవరు గొప్ప గాన కళా ప్రవీణుడు?

జ: తుంబురుడు

4. వాగ్దానభంగం ఏ పరిణయములో నుండి గ్రహింపబడింది?

జ: తాలాంక నందినీపరిణయము

5. సుభద్రార్జునుల పుత్రుడి పేరు ఏమిటి?

జ: అభిమన్యుడు

6. కాళోజి 1953లో ఏ పేరుతో తొలి సంపుటిని ప్రచురించాడు?

జ: నా గొడవ

7. ఏ కవితా సంకలనం నుండి ఆర్తగీతం గ్రహించబడింది?

జ: అమృతం కురిసిన రాత్రి

8. అర్ధరాత్రి అరుణోదయం రచయిత ఎవరు?

జ: దాశరది రంగాచార్య

9. జానుమద్ది హనుమచ్ఛాస్త్రి తల్లిదండ్రుల పేర్లు ఏమిటి ?

జ: శ్రీమతి జానకమ్మ, శ్రీ సుబ్రహ్మణ్య శర్మ

10. తెలుగు సాహిత్య సేవచేసిన సారస్వతయోగి ఎవరు?

జ: సి.పి.బ్రౌన్